ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 27 । మే । 2025 । పేజీలు: 5



## రాహుల్‌ను కలిసిన పిసిసి

నిజామాబాద్ : ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీతో మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై చర్చించారు. అలాగే కుటుంబ సభ్యులను పరిచయం చేశారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### ఇందూరు అక్షర లక్ష్మి' యాప్‌ను ఆవిష్కరణ
### రాష్ట్రంలోనే తొలిసారిగా యాప్ రూపకల్పన



**నిజామాబాద్ కలెక్టరేట్, మే 26 :** నిజామాబాద్ ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలి విద్యార్హతలు గుర్తిస్తూ, నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సమగ్ర శిక్ష, వయోజన విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇందూరు అక్షరలక్ష్మి' పేరుతో రూపొందించిన యాప్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా యాప్ ను రూపొందించడం పట్ల కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో సుమారు 3.40 లక్షల మంది సభ్యులు కొనసాగుతున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఇందూరు అక్షర లక్ష్మి యాప్ ద్వారా సీ.సీలు, వీ.ఓ.ఏ ల సహాయంతో ప్రతి ఎస్.హెచ్.జీ సభ్యురాలి విద్యా సంబంధిత వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరక్షరాస్యులుగా గుర్తించబడిన వారికి అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి లోపు చదువుకున్న వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించడం, ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులైన వారిని ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించడం జరుగుతుందని తెలిపారు. గణాంకాల ప్రకారం జిల్లాలో ..మిగతా 3లో



## నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎల్లారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** నకలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విత్తనాల తనిఖీ బృందం ఏడిఏ అమీనా బీ హెచ్చరించారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో పలు ఎరువుల విత్తనాల దుకాణాలను ఏడిఏ అమీనా బి ఆధ్వర్యంలో ఏవో కిషన్ పెద్ద కొడప్గల్, ఏవో రాజు మద్నూర్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలు ఉన్న విత్తనాలు, ఎరువుల నిలువలు స్టాక్ రిజిస్టర్ ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు, స్టాక్ బోర్డులు పరిశీలించడమే కాకుండా ఏ ఏ కంపెనీల ద్వారా వస్తున్నాయానే విషయాలను పరిశీలించారు. రైతులకు నకలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాలని రైతులను సూచించారు. అనుమతి లేకుండా ఎవరైనా అమ్ముతే సమాచారం ఇవ్వాలని కోరారు. నా సురకమైన విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని ఆ దుకాణదారులకు హెచ్చరించారు.

# లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణను ప్రారంభించిన కలెక్టర్



### సద్వినియోగం చేసుకోవాలని హితవు

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, మే 26 :** భూభారతి చట్టం అమలులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్సుడ్ సర్వేయర్లకు సోమవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్సుడ్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన 300 మందిని శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. భూభారతి ..మిగతా 3లో



# కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యంను త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలి

## అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి మే 26.** సోమవారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లోనీ వరి పంటను వీలయినంత తొందరగా తూకం వేసి ట్యాబ్ ఎంట్రీ చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోతున్నదని, రైతులకు టార్పాలిన్ లను అందించాలని కేంద్రం ఇంచార్జీలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, రైతులు, కేంద్రం ఇంచార్జీ లు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ నైపుణ్యం గిజిగాడు పక్షి సొంతం

**ఎల్లారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** అత్యద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యంతో గీజిగాడు పక్షి నిర్మించిన వేలాడే గుళ్ళు చూపరులను అబ్బుర పరుస్తున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామ శివారులోని పొలాల పక్కన ఉన్న చెట్ల కొమ్మలకు ఏర్పాటు చేసుకున్న గుళ్ళు కనువిందు చేస్తున్నాయి. ఈ పక్షి జాతిలో మగ పక్షి మాత్రమే చక్కని ఇంజనీరింగ్ ప్రతిభతో అందంగా గూడును అల్లి ఆడ గిజిగాడిని ఆకర్షిస్తుంది. ఆడ పక్షికి ఆ గూడు నచ్చితే అందులో ఆవాసం ఏర్పరచుకొని మగ పక్షితో సహవాసం చేస్తూ జీవనం గడుపుతుంది. గిజిగాడు కట్టి గూడు ఎంతో నేర్పరితనం కలిగి ఉంటుంది. గుళ్ళు అల్లడం పిల్లలకు హారం నూటికి అందించడం శత్రువులను ఎదుర్కోవడం పాములు ఇతర శత్రువుల భారి నుంచి గుళ్లను పిల్లల్ని కాపాడుకోవడానికి గుళ్లను ముళ్ళ చెట్ల పైన నీటిని దగ్గరగా కిందకు వేలాడే రీతిలో కట్టుకోవడం వీటి అద్భుతమైన తెలివికి నిదర్శనం. ఈ దృశ్యాలను ప్రజా జ్యోతి కేమెరాలలో బంధించింది.

# పాఠశాల ఆవరణలో వర్షపు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి







## ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన గ్రామస్థులు

## ప్రజావాణిలో సైతం పిర్యాదు

**నాగిరెడ్డిపేట్,మే26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో వర్షపు నీరు చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు రోడ్డు పై ధర్నా నిర్వహించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా డ్రైనేజ్ నిర్మాణంను అసంపూర్తిగా వదిలివేయడం వల్ల వర్షం పడితే చాలు ఆ వర్షపు నీరు పాఠశాల ఆవరణలోకి చేరి పూర్తిగా జలాశయాన్ని తలపిస్తుందని,గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజి నుండి పెద్ద ఎత్తున వరద నీరు పాఠశాల ఆవరణలోకి చేరుతుందని,దీంతో వరద నీరు బయటకు పోవడానికి వీలు లేకపోవడంతో ఆవరణం మొత్తం పూర్తిగా చెరువును తలపిస్తుందని గ్రామస్థులు వాపోయారు. జాతీయ రహదారి కాంట్రాక్టర్ కు పలుమార్లు విన్నవించిన ఫలితం లేకపోవడంతో గ్రామస్థులు సోమవారం రహదారిపై కెపిసికి సంబందించిన వాహనాలను రోడ్డుపై నిలిపివేశారు.దీంతో ప్రధాన రహదారి పై ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై మల్లారెడ్డి అక్కడికి చేరుకొని గ్రామస్థులను సమస్య అడిగి తెలుసుకున్నారు దింతో గ్రామస్థులు కాంట్రాక్టర్ తో మాట్లాడాలని డిమాండ్ చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడాలని సమస్యకు పరిష్కార మార్గం చూపాలని పట్టుపట్టారు.వెంటనే ఆయన సంబంధిత కాంట్రాక్టర్ తో ఫోన్ లో విషయం చెప్పి ఇక్కడికి రావాల్సిందిగా కోరారు.కొద్ది సేపటి తర్వాత కాంట్రాక్టర్ అక్కడికి చేరుకొని గ్రామస్తులతో చర్చించారు.వారం రోజుల్లోగా డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.అనంతరం స్థానిక తహశీల్దార్ కు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు.తహశీల్దార్ స్పందిస్తూ. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి నీరు తొలగించి ప్రహరీ గోడ నిర్మాణం వారం రోజుల్లో ఏర్పాటు చేసే విధంగా చేస్తానని హామీ ఇచ్చారని గ్రామస్థులు తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 26.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (86) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న 409 అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపడుతూ దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం నకు సంబంధించిన దరఖాస్తులు ఆయా బ్యాంకుల నుండి వెరిఫికేషన్ చేయించాలని, సంబంధిత ఎంపీడీఓ లు మానిటరింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్క్ అవుట్ త్వరగా ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల మంజూరు చేపట్టాలని అన్నారు. భూ గర్భ జలాల పెంపునకు ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ లను ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ ,పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనా కామారెడ్డి జిల్లా క్రీడాకారులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 26.** వచ్చే నెల జూన్ 1న జిమా□నా గ్రాండ్స్, హైదరబాద్ లో జరుగబోయే సబ్–జూనియర్స్ (4,8.10, 12 సంగాల) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనా జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన అసోసియేషన్ అధ్యక్షులు ఎం జైపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇందిర గాంధీ స్టేడియం లో ఉదయం 8:00 గంలకు జిల్లాస్థాయి సబ్ – జూనియర్స్ సెలక్షన్స్ నిర్వాహించటం జరిగిందన్నారు. దాదాపు 110 మంది పై చిలుకూ క్రీడకారులు పాల్గోని మంచి ప్రతిభ చూపి, జిల్లా స్థాయిత మొదటి, ద్వితీయ, తృతీయ, బహుమతులు గెలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మెడల్స్ 4 సర్టిఫికెట్స్ ను అందజేయడం జరిగింది అన్నారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులు శ్రీహన్, టి.శ్రీయాస్, కె.సాయి, సిద్ధార్థ్, ఆర్, శ్రద్ధ, ఎ.సాయి, శ్రేష్ట, సి, కార్తికేయా, ఏం, సుశాంక్, కె, కార్తికేయా, వి, మంజులా, బి, పి, వరుణ్, నిశిగ్నా, ఎం, శరణ్య బి, స్నితిక, బి, సిద్దు, పి, .నిర్విల్, బి, చైతన్య, ఎం, విహకరెడ్డి, ఎం, భార్గవ్ రెడ్డి, డి, సాత్విక, పి, పోచవ్వ, బి, స్నేహిత, డి. గీతమ్, బి. రితిక, యం. సాయి ప్రియ తదితరులు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె కళాశాల డీన్ నవీన్ కుమార్, డాక్టర్ కె.పి. అనిల్ కుమార్,




అసోసియేషన్ ప్రతినిధులు, ఎం. నరేష్ రెడ్డి. ఆర్. శ్రీనివాస్, ఎన్. మధుసూధన్ రెడ్డి, శివ గౌడ్, ఈ ఎం, నరేష్ రెడ్డి. ఆర్ శ్రీనివాస్, ఎన్ మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, డి, నరేష్, ఏ మల్లేష్, జి. నవీన్, సురేష్, ఎన్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా జోరుగా ప్రచారాలు

**జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రచారాలు కొనసాగిస్తున్న**
**శ్రీ చైతన్య,అర్బర్ హైట్స్,మాదిన పబ్లిక్ స్కూళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి**
**అనుమతులు లేని ఈ మూడు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దు**
**విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్**

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 26.** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్,అర్బర్ హైట్స్ స్కూల్,మదీనా పబ్లిక్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రచారాలు కొనసాగిస్తూనరాని ఏ ఐ ఎస్ బి,టీ ఎన్ ఎస్ ఎఫ్,బిసి.విఎస్,జి ఎస్, ఏ ఐ పి ఎస్ యు జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలోని ఆర్ఎంబి గెస్ట్ హౌస్ లో విద్యార్థి సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏ ఐ ఎస్ బి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అధ్యక్షత వహించగా పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్,అర్బర్ హైట్స్ స్కూల్,మదీనా పబ్లిక్ స్కూళ్లు ప్రభుత్వం నుంచి ఎటువంటి పర్మిషన్లు లేకుండానే అడ్మిషన్లు ప్రారంబిస్తూ,ప్రచారాలు కొనసాగిస్తూ కరపత్రాలతో, హోల్డింగ్ లతో,ఫ్లెక్సీలతో విద్యార్థుల తల్లి,దండ్రులను మబ్బపెట్టి మోసం చేస్తున్నారని,ఇట్టి విషయంపై బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్,అర్బర్ హైట్స్ స్కూల్,మదీనా పబ్లిక్ స్కూళ్ళకి ఎలాంటి పర్మిషన్ లేదని,మా జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఈ మూడు స్కూళ్లకి ఎటువంటి ధ్రువీకరణ ఇవ్వలేదని ఆయన చెప్పడం జరిగిందని.వారు అన్నారు.ప్రభుత్వ అనుమతి లేని ప్రైవెట్ పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తే విద్యార్థులు పూర్తిగా నష్టపోతారని ఏదైనా పై ఉన్నత చదువులు చదవడానికి స్టడీ సెర్టిఫికెట్ అవసరం అయితే విద్యార్థులే నష్టపోతారని వారు పేర్కొన్నారు.కావున వెంటనే జిల్లా ఉన్నత అధికారులు జిల్లా విద్యాధి కారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మా ఏ ఐ ఎస్ బి,టీ ఎన్ ఎస్ ఎఫ్,బిసి.విఎస్,జి ఎస్, ఏ ఐ పి ఎస్ యు విద్యార్థి సంఘూంల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృక్తం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్,దత్తు,పుట్ట భాస్కర్,రాంచందర్ నాయక్,గోపాల్ సింగ్,పృద్వి రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాలేశ్వరం పుష్కరాలకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**రామారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం నుండి పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం ,కాలేశ్వరం.పుష్కరలకు ఉప్పల్వాయి, పోసానిపేట్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సమక్షంలో, మండల ప్రెసిడెంట్ లక్ష్మా గౌడ్, ఉపాధ్యక్షుడు తూర్పురాజు,మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇర్ఫాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, షీలా సాగర్, రామారెడ్డి మాజీ మండల అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, జగన్, గౌనె నరేష్, కర్ణం నవనీత్, కాలేశ్వరం పుష్కరాల యాత్రకు బయలుదేరడం జరిగింది.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి

**మొదటి పేజీ తరువాయి...**

మహిళల అక్షరాస్యత 55 శాతంగా ఉందని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అమలు ద్వారా నూటికి నూరు శాతం మహిళా అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నిర్ణీత కాల వ్యవధిని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. 2026 మార్చి నెలలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ ఎగ్జామ్స్ కు సన్నద్ధం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, ఏ.పీ.డీ రవీందర్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వయోజన విద్యా సంయుక్త సంచాలకులు గోవింద్ రావు, స్వయం సహాయక మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిట్‌నెస్ లేకుండా రోడ్డెక్కితే సీజ్ చేస్తాం

**జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 26 జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి చేయించుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు,విద్యా సంస్థలు ప్రారంభమయ్యే సమయానికి స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా స్కూల్ బస్సులను నడిపితే సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా విధిస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లు కూడా మెడికల్ పరీక్షలు నిర్వహించుకోవాలని,బస్సు సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదని,ప్రతీ బస్సులో ప్రథమ చికిత్స కిట్టు తప్పనిసరిగా ఉండాలన్నారు.



విద్యార్థులను ఇంటి నుంచి పాఠశాలలకు,పాఠశాల నుంచి ఇంటికి క్షేమంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలు తీసుకోవాలన్నారు. గత విద్యా సంవత్సరంలో స్కూల్ బస్సుల ఎటువంటి ప్రమాదం జరగలేదని ఆయన సుచించారు. ఆర్టీవో కార్యాలయానికి వచ్చే ప్రతి వినియోగదారులు ఆన్లైన్ లో కానీ, మీసేవా ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రావాలని,ఎటువంటి మధ్యవ్యక్తులను సంప్రదించకుడదని ఆయన సూచించారు.స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత ఎటువంటి ఇబ్బంది తలెత్తుతే ఆర్టీవో కార్యాలయానికి సంప్రదించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి,హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు.



## విజిలెన్స్ కమిటీని నూతనంగా ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 26.** కామారెడ్డిలో జిల్లా బాన్సువాడ పట్టణంలో డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీని నూతనంగా ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అయ్యల సంతోష్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా అయ్యల సంతోష్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల కిందట కలెక్టర్ డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ప్రతి డివిజన్లో కమిటీని కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలపడంతో బాన్సువాడ సబ్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించాము.గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందజేయబడుతున్న అన్ని పథకాలను ఈ కమిటీ పర్యవేక్షించుటకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని బాన్సువాడ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడానికి సహకరించగలరని బాన్సువాడ సబ్ కలెక్టర్ వినతిపత్రం లో విన్నవించారు.ఈ కార్యక్రమంలో హన్మంత్,ప్రశాంత్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ప్రధాన కాలువ మరమ్మత్తులకు 40 లక్షలు మంజూరు

**నాగిరెడ్డిపేట్,మే26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ మరమ్మత్తుల కోసం 40 లక్షల రూపాయలు మంజూరయ్యాని నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నిధులతో ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ నుండి తాండూర్ లోని నాగణయ్య చెరువు కాలువ షట్టర్ల వరకు మరమ్మతులు చేపడతారని తెలిపారు.ప్రధాన కాలువలో పేరుకుపోయిన గడ్డి,ఇసుక,మట్టి పూర్తిగా తొలగిస్తారని అలాగే ప్రధాన కాలువ కట్టపై ఉన్న ముళ్ల పొదలు,చిన్న చెట్లను తొలగిస్తారని తెలిపారు.అలాగే కాలువ కట్ట పై ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చివేసి ప్రయాణానికి అనుకూలంగా మారుస్తారని తెలిపారు ప్రస్తుతం టెండర్లు పూర్తి కాలేదని టెండర్ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణను ప్రారంభించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి...**

చట్టంలో పొందుపర్చిన 5, 7, 8 సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్కులు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్సుడ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్సుడ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇన్స్పెక్టర్ కిషన్, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో ముఖ్యమైన పాత్ర జర్నలిస్టులు

**పత్రికల్లో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి..**
**ఒక్కొక్క కాన్స్టిట్యూషన్ గురించి ప్రచురించాలి..**
**ఉత్తమ జర్నలిస్టులను సన్మానించడం అభినందనీయం..**
**సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి..**




**ఆర్మూర్, మే 26ఆర్ సి (ప్రజాజ్యోతి)** జర్నలిస్టులు ప్రజల సమస్యలతో పాటు మంచిని పత్రికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు తమ తమ పత్రికలలో కాన్స్టిట్యూషన్ లోని చట్టాలను ప్రజలకు వివరించాలన్నారు. అనేకమందికి చట్టాలపై అవగాహన ఉండదన్నారు. మండల లీగల్ సర్వీస్ చైర్ పర్సన్ గా తన ఆధ్వర్యంలో న్యాయ సేవలు అందిస్తామన్నారు. పేదలు వృద్ధులు ఈ సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామన్నారు. దీనిని పేదలు, వృద్ధులు, ప్రజలు న్యాయ సేవలు పొందవచ్చన్నారు. వచ్చేనెల 14వ తేదీన ఆర్మూర్ కోర్ట్ ఆవరణలో మెగా లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ లోక్ అదాలత్ లో రాజీపడ్డ కేసులు, చిన్నచిన్న కేసులను పరిష్కరించుకోవడానికి ఉపయోగించుకోవాలని కోరారు. నవనాతపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులను అవార్డుమిర్చి సన్మానించడం అభినందనీయమన్నారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టులు అంకితభావంతో పనిచేస్తారని ప్రశంసించారు. వారికోసం తమ ఫౌండేషన్ ద్వారా ప్రమాద భీమా ఇన్సూరెన్స్ ను చేయించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో జర్నలిస్టు మిత్రులకు అండగా ఉంటానని చెప్పారు. తన తండ్రి ఆశయాల మేరకు విద్య, వైద్యంలో పేద ప్రజలకు అండగా ఉండడం కోసం తన వంతుగా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. పేదలకు మంచి విద్యా వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. చక్కటి వార్తలు రాసి సమాజానికి ఉపయోగపడే వార్తలు రాసిన జర్నలిస్టులకు సన్మానించుకోవడం మంచి కార్యక్రమం అని ప్రశంసించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి, ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ కు శాలువా మెమొంటోతో సన్మానించారు. ఉత్తమ విలేకరిగా (ప్రథమ బహుమతి) సాత్ పుతే శ్రీనివాస్, ద్వితీయ ఉత్తమ విలేకరిగా ఖోడే మనోహర్, తృతీయ ఉత్తమ విలేకరిగా గోలి పురుషోత్తం, కన్సోలేషన్ అవార్డు షికారి శ్రీనివాస్,మ్యాకల దినేష్ లు ఎంపిక కాగా శాలువా అవార్డులతో న్యాయమూర్తి శ్రీదేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్, కొండి రామచందర్, చందు, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్, నవనాతపురం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి గోజురు మహిపాల్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, దినేష్, సాంస్కృతిక కార్యదర్శి సూరిబాబు, జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, గణేష్ గౌడ్, శ్రావణ్, విన్సెంట్, ఇట్టేడి మోహన్ రెడ్డి, చరణ్ గౌడ్, అజీమ్, అశోక్, గోలి పురుషోత్తం, గంగా మోహన్, షికారి శ్రీనివాస్,సామ సురేష్, బారడ్ గణేష్, గట్టడి అరుణ్, లిక్కి శ్రావణ్, ముఖేష్, పోహార్ కిరణ్, గంధం చిరంజీవి, నితీష్ మెమొంటోలతో సన్మానించారు.




## హాస్పిటళ్లలో అగ్నిప్రమాద భద్రతా తనిఖీలు

**నిజామాబాద్ క్రైమ్, ప్రజా జ్యోతి, మే 26 :** ఇటీవలి కాలంలో తెలంగాణలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, లినిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు, అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులపట్ల హాస్పిటళ్లలో భద్రతా చర్యల అమలును పరిశీలించేందుకు సంయుక్త తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేయడమైంది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, జిల్లా అగ్నిమాపక శాఖ, నిజామాబాద్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేశారు. పృడెన్స్ హాస్పిటల్, టక్ష్య హాస్పిటల్, మెడికోవర్ హాస్పిటల్ లలో తనిఖీలు చేసారు. బృందం ప్రతి హాస్పిటల్ లో ప్రామాణిక తనిఖీ జాబితా (%ఎష్ట్రవఎెఎశ్రీఅర్%) ఆధారంగా పరిశీలనలు జరిపింది. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించబడ్డాయి, ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణ పరికరాల నిర్వహణ, అత్యవసర నిష్క్రమణ మార్గాల నిర్దిష్టత, మరియు సిబ్బంది అవగాహనలో లోపాలు ఉన్నట్టు వెల్లడైంది. ఈ సందర్భంగా గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి, అగ్నిప్రమాద భద్రతా నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించబడింది.




## శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

**శ్రీ చైతన్య స్కూల్ ముందట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**

**నిజామాబాదు అర్బన్ ప్రజా జ్యోతి మే 26:** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల నేషనల్ మార్ట్ వెనుకాల శ్రీ చైతన్య (సి బి ఎస్ సి) పేరుతో విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని శ్రీ చైతన్య స్కూల్ బిల్డింగ్ ముందట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ గారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థకు విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే సిబిఎస్సి పేరుతోటి అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తూ లక్ష రూపాయల నుండి 1,50,000 వరకు ఫీజు వసూలు చేయడం జరుగుతుంది. దాంతోపాటు 2025 బి26 సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖ నుండి అనుమతి లేకపోయినా బ్రోచర్లు ప్రింట్ చేసి మరి 300 అడ్మిషన్లు నిర్వహించడం జరిగింది. విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సంస్థ చర్యలు తీసుకోకుండా యజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నాము వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ బిల్డింగ్ సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే మాత్రం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా నాయకులు కుషాల్, కార్తీక్, నవీన్ కృష్ణ ,ప్రదీప్, టోకు, మైపాల్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## టీఎస్ ఆర్ జె సి పాలీసెట్, ఫలితాలలో భీమ్‌గల్ విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు



**బాల్కొండ ఆర్ సి మే 26 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో మొట్ట మొదటి సారి టీఎస్ ఆర్ జె సి,అలాగే పాలీసెట్ ఫలితాలలో వారాహి అకాడమీ, భీమ్‌గల్ విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం.టీఎస్ ఆర్ జె సి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 91వర్యాంక్ (పెంబర్తి సుభోధ్య) 186వ ర్యాంక్ (రాగి వినీల), దూస రాధ కృష్ణ (422ర్యాంక్) నారబోయిన వాసవి, (484 ర్యాంక్), సొప్పారి శ్రీనిధి(1313 ర్యాంక్) లతో చరిత్ర సృష్టించారు. పాలిసెట్ ఫలితాలలో కూడా వారాహి అకాడమీ భీమ్‌గల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి 1046,2144,2859, 2984 లాంటి అత్యుత్తమ ర్యాంక్ లతో చరిత్ర సృష్టించారు. విద్యార్థులను డైరెక్టర్ నీల శ్రీనివాస్ ఉపాధ్యాయులు గంగాదాస్, రవి, విద్యార్థులకు అభినందించారు.

## నవీపేట్‌లో కార్యకర్తల సమావేశం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్**



**రెంజల్, మే 26(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని రెంజల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేసారు. నేడు నవీపేట్, రెంజల్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రఘుపతి రెడ్డి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటలకు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యకర్త సమావేశానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి దిశ నిర్దేశం చేసి ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం ఎల్లవేళలా నిరంతరం కృషి చేసే విధంగా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు .



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు అందుబాటులో ఉండాలి

**ఎంపీడీవో వెంకటేష్ జాదవ్.**

**రెంజల్, మే 26(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రెంజల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ మండలంలలోని వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నేపథ్యంలో ఆన్లైన్లో నమోదు చేసుకున్న ధ్రువపత్రాలను మూడు సెట్లు అందుబాటులో ఉండే విధముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫిక్ అహ్మద్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## తప్పిపోయిన బాలుడును తల్లిదండ్రులకు అప్పగించిన దేవునిపల్లి పోలీసులు

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 26** కామారెడ్డి డ్రైవర్స్ కాలనీకి చెందిన విశ్వేశ్వర చారి(12) సోమవారం ఉదయం తప్పిపోవడంతో, కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్య లు చేపట్టగా, స్థానికుల సహాయంతో ఆచూకీ లభించింది. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించగా.. తమ కుమారుడిని క్షేమంగా అప్పగించిన పోలీసులకు వారు కృతజ్ఞతలు చెప్పారు.

# ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో**

**-రక్త బంధం కన్నా ఆత్మ బంధం చాలా గొప్పది...**

**10 ఏళ్ల తర్వాత ఘనమైన వసంతోత్సవం...**

**ఘనంగా (2014-2015) ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



**బాల్కొండ ఆర్ సిమే 26 ప్రజా జ్యోతి** భీమ్‌గల్ పట్టణంలోని శారదాశ్రమం పాఠశాల (2014-2015) ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థులు లింబాద్రిగుట్ట వద్ద వేదిక చేసుకొని 10 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యుల తోసహా ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యను బోధించిన కరస్పాండెంట్ పీరి. గంగాధర్, ఉపాధ్యాయులు నరేందర్,తబిత, సంతోష్, ఆనంద్, ప్రవీణ్, గణేష్, దాస్, లకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ. గత 10 సంవత్సరాలు తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుంచు కోవడం సంతోషకరం అని అన్నారు. గురు శిష్య బంధం కుటుంబ బంధం కన్నా మహొన్నమైనది అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగి సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ, వ్యాపారం,సామాజిక సేవ, సకల రంగాలలో సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించి, కష్టాల్లో ఆపద్బాం ధవులుగా నిలవాలని కాంక్షించారు.పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి బాల సంస్కృతి లో గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు కలిసిమెలిసి డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో 40 మంది పూర్వ విద్యా విద్యార్థినిలు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.



## స్నేహితుని కోసం తోడుగా నిలిచిన పదవ తరగతి మిత్రులు

**నిస్వార్థమైన సహాయం దైవత్వంతో సమానం**

**ఆర్మూర్ మే 26. ఆర్ సి ప్రజా జ్యోతి** ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామం మాతో కలిసి చదువుకున్న మా మిత్రుడు కే నరేష్ చికిత్స కోసం పదవ తరగతి స్నేహితులమందరం కలసి సేకరించిన మొత్తం రూ 1,01,500/- (ఒక లక్ష ఒక వెయ్యి ఐదు వందల రూపాయలు) ను నరేష్ తల్లికి నేరుగా నగదుగా అందించాము మేము కోరగానే తమ వ్యక్తిగత కష్టనష్టాలను పక్కన పెట్టి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని మామిడిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు మల్యాల నర్సారెడ్డి తెలిపారు నిస్వార్థమైన సహాయం దైవత్వంతో సమానం స్నేహితులందరూ ఇలాగే కలిసి మెలిసి ఉండి ఒకరి కష్టనష్టాలలో పాలు పంచుకోవడం ఒకరిని ఒకరు అర్థం చేసుకునే స్నేహితులు దొరకడం దేవుడిచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నామని నర్సారెడ్డి తెలిపారు.

## డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు డిబార్

**నిజామాబాదు** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ - సి బి సి ఎస్- బి ఏ./ బీకాం./ బిఎస్సి./ బి బి ఏ./ బి సి ఎ రెండవ, నాలుగవ,ఆరవ సెమిస్టర్ రెగ్యులర్ మరియు ఒకటవ. మూడవ. ఐదవ సెమిస్టర్ బ్యాక్లాగ్ (2020 నుండి 2024 బ్యాచ్ ల కు) పరీక్షలు తొమ్మిదవ రోజు పూర్తయినాయి. ఉదయం జరిగిన పరీక్షలకు 5852 మంది విద్యార్థులకు 5457 మంది విద్యార్థులు హాజరయ్యారుకాగా 395 మంది విద్యార్థులు గైరాజరయ్యారు మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 3941 మందివిద్యార్థులకు 3566 మంది విద్యార్థులు హాజరయ్యారు. 372 మంది విద్యార్థులు గైరాజాలయ్యారు. కేర్ డిగ్రీ కాలేజ్ లో ఒకరు సి ఎస్ ఐ డిగ్రీ కాలేజీలో ఒకరు నరేంద్ర కాలేజ్ డిగ్రీ అండ్ పీజీ ఆర్మూర్ ఒకరు డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ గారు తెలిపారు.



## జై భవాని రూపింగ్ ఇండస్ట్రీస్ ఘనంగా ప్రారంభం

**కుల సంఘాలకు ఇచ్చిన హామీ అమలులో భాగం**

**ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి**

**రాజంపేట మే 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో ఆదివారం జై భవాని రూపింగ్ ఇండస్ట్రీస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఇండస్ట్రీ యజమాని ఏవీఎస్ రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ, "గత ఎన్నికల్లో కుల సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా ఈ పరిశ్రమను ప్రారంభించాం. ఇది స్థానిక అవసరాలను తీర్చడంలో తోడ్పడుతుందని, కళ్యాణ మండపాల కోసం అవసరమైన రేకుల షెడ్‌ల నిర్మాణంలో ఈ పరిశ్రమ కీలకంగా పనిచేస్తుంది," అని తెలిపారు. ఈ పరిశ్రమ ప్రారంభం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, మండలంలో కళ్యాణ మండపాల నిర్మాణం వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

## టీయుసిఐ ఆహ్వాన సంఘం కరపత్రాల ఆవిష్కరణ



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, మే 26 :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (%ఖఖజ×%) రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలను టీయుసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి, శ్రామిక భవన్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ వచ్చేనెల 21, 22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టీయుసీఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలకు టీయుసీఐ జాతీయ నేతలు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వివిధ జిల్లాల ప్రతినిధులు జిల్లాలోని కార్మికులు హాజరవుతారన్నారు. ఈ మహాసభల్లో కార్మిక హక్కులు, సమస్యలు, గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కార్మికులు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, వ్యాపార వర్గాలు ఆర్థిక హార్దిక సహకారం అందించి, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు సాయన్న, కిరణ్, విఠల్, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయ భూముల కౌలు వేలం



**రాజంపేట మే 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి చెందిన భూముల వార్షిక కౌలు వేలం పాటను ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులు నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన 11మంది రైతులు పాల్గొన్నారు. చివరకు గ్రామానికి చెందిన రైతు ఆముదాల సాయి కుమార్ రూ.1,43,000కు భూమిని సంవత్సర కాలానికి కౌలు తీసుకున్నారు. ఈ భూముల కౌలు వ్యవధి రెండు సంవత్సరాలు ఉండాలని గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.




## ప్రజధారణ వార్త కథనాలకు ప్రోత్సాహం

**మెమోంటో అందుకున్న గోలి పురుషోత్తం,**

**ఆర్మూర్, మే 26(ప్రజాజ్యోతి)** ఆర్మూర్,నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదారణ పొందిన వార్త కథనాలకు ప్రోత్సాహబహుమతులు అందిచడనికి ముఖ్య అతిథి గా ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జ్ పి శ్రీదేవి, పాల్గొన్నారు.జడ్జ్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒకే రకమైన వార్తలు కాకుండా సమాజం లో జరిగే చీకటి కొనాలనువెలికితీసే బాధ్యత రహిత వార్తలు రాయడం తో సమాజం లో మంచి గౌరవం దక్కుతుంది అని అన్నారు.అలాంటి వార్త కథనాలు రాసిన ప్రజా జ్యోతి ఆర్ సి విలేకరి గోలి పురుషోత్తం, ఎన్నికవడం తో ఆయనకు ఈఆర్ పౌండేషన్ అధినేత ఈరావత్రి రాజశేఖర్,పౌండేషన్ తరపున బహుమతి ప్రదానం చేశారు.



## ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులకు ఇండ్ల పత్రాల పంపిణీ

**రాజంపేట మే 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని దళితవాడలో సోమవారం ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జుకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బెస్త చంద్రన్, మాజీ వార్డు సభ్యుడు ఇమ్రాన్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోయిని రమేష్, దొబ్బల దుర్గం, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్, గ్యార బాలయ్య, కొలుపుల బాలరాజ్, రామిగల గంగయ్య, ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పేదలకు మౌలిక సదుపాయాలతో కూడిన నివాసాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, మరింత మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని నేతలు తెలిపారు.